ఎన్నికల నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలి

• అదనపు కలెక్టర్లు పాటిల్ హేమంత్ కేశవ్, శ్రీనివాస్

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నీలగిరి, ఫిబ్రవరి 22 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఇచ్చిన మార్గదర్శకాలను పకడ్బందీగా అమలు చేయాలని అదనపు కలెక్టర్లు హేమంత్ కేశవ్ పాటిల్, శ్రీనివాస్ అన్నారు. కలెక్టరేట్‌లోని ఉదయాదిత్యా భవన్‌లో గురువారం నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్, వీడియో సర్వే లెన్స్, వీడియో వ్యూయింగ్ బృందాలు, తాసీల్దార్లు, ఎంపీడీఓలకు ఎన్నికల ప్రవర్తన నియామవళిపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండడంతోపాటు బృందాల్లో సభ్యులు వారికి కేటాయించిన విధులు, నియమ నిబంధనలను తూ.చ. తప్పక పాటించాలన్నారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించే సమయంలో జిల్లా స్థాయి నోడల్ అధికారులను సంప్రదించాలని, ఎలాంటి చర్యలు తీసుకోవాలో కూడా అవగాహన కలిగి ఉండాలన్నారు. షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి కోడ్ అమల్లోకి వస్తుందని, కోడ్ అమలులోకి రాగానే నిర్వహించే విధుల పట్ల పూర్తి బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. పలు విషయాలపై జిల్లా స్థాయి ట్రైనర్స్ తరాల పరమేశ్, సోమ య్య అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో ఆర్డీఓలు రవి, చెన్నయ్య, దామోదర్, ఎంసీసీ నోడల్ ఆఫీసర్, జడ్పీ డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావు, శిక్షణ నోడల్ ఆఫీసర్ హుస్సేన్ బాబు పాల్గొన్నారు.

కళాశాల ఆడిటోరియానికి రూ.5 లక్షలు మంజూరు చేయిస్తా

నకిరేకల్ : ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం, ప్రిన్సిపాల్ మల్లారెడ్డి

• నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, ఫిబ్రవరి 22 : జూనియర్ కళాశాల ఆడిటోరియం కోసం రూ.5 లక్షలు మంజూరు చేయిస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హామీ నిచ్చారు. నకిరేకల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల 15వ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై గతేడాది ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. కళాశాల అభివృద్ధి కోసం తనవంతు కృషిచేస్తానన్నారు. విద్యార్థుల ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.

కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మల్లారెడ్డి, లెక్చరర్లు ధనమ్మ, రవీందర్, కోటేశ్వరరాజు, ఎ. జ్యోతి, శోభారాణి, నవీన్‌కుమార్, సైదులు, అంజయ్య, మణిమాల, కౌన్సిలర్ గాజుల సుకన్య తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

• మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్



మాల్: దర్గా వద్ద వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 22 : ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మండలంలోని చెన్నారం గ్రామంలో చెన్నకేశవ స్వామి ఆలయంలో గురువారం నిర్వహించిన కల్యాణమహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ చెన్నకేశవ స్వామి అనుగ్రహం పొందాలని దేవుడ్ని ప్రార్థించారు. ఆయన వెంట సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు రమావత్ తులసీరాం నాయక్, మాజీ సర్పంచులు రమావత్ దీప్లానాయక్, వెంకట్‌రెడ్డి, నేనావత్ భద్రు, పేట రమేశ్, వెంకటేశ్, విశ్వనాథం, పరిపూర్ణ, కృష్ణ పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక సయ్యద్ హజ్రత్ అబ్బాస్ దర్గా

మాల్ : మత సామరస్యానికి ప్రతీక హజ్రాత్ అబ్బాస్ దర్గా అని మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. చింతపల్లి మండలం పీ.కే.మల్లేపల్లిలో నిర్వహిస్తున్న ఉర్సు, అదే గుట్టపైన ఓం శ్రీ గిరి మక్కా మహేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా దర్గా ముత్తవల్లితో పాటు నిర్వాహకులు ఆయనకు ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకట్‌రెడ్డి, చాంద్‌పాషా, పల్లా ప్రవీణ్‌రెడ్డి, కిష్టారెడ్డి, నరేందర్‌రావు, మల్లేశ్ యాదవ్, ముత్తవల్లి మహ్మద్ చాంద్ పాషా, కమిటీ సభ్యులు సయ్యద్ పాషా, యూసుఫ్ పాషా పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ అనుముల పాండమ్మశ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ భారతీభాస్కర్‌నాయక్

త్రిపురారం, ఫిబ్రవరి 22: మండలంలోని మాటూరు గ్రామంలో ఉపాధి హామీ నిధులు రూ.5 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు ఎంపీపీ అనుముల పాండమ్మ శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ భారతిభాస్కర్‌నాయక్ గురువారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాండునాయక్, మాజీ ఉప సర్పంచ్ శంకర్, ఎంపీటీసీ రవి, నాయకులు సైదానాయక్, బాలూనాయక్, ముడిమల్ల బుచ్చిరెడ్డి, మడుపు వెంకటేశ్వర్లు, వెంకట్రాంనాయక్, బొట్టు శ్రీను, బాబీ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం : ఎంపీపీ

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ దూదిపాల రేఖ

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 22 : క్రీడలతోనే మానసికోల్లాసం కలుగుతుందని ఎంపీపీ దూదిపాల రేఖాశ్రీధర్‌రెడ్డి. బీఆర్ఎస్ నాయకుడు పసునూరి యుగేంధర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సంత గ్రౌండ్‌లో ఎస్‌పీఎల్, డీపీఎల్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేశ్, రమేశ్ నాయక్, సంపెంగ మురళి పాల్గొన్నారు.

గిరిజనులు సేవాలాల్ మార్గంలో నడువాలి

• దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్

సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్

చందంపేట, ఫిబ్రవరి 22 : గిరిజనులకు ఆరాధ్యుడు సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం గిరిజనులకు స్ఫూర్తిదాయకమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. దేవరకొండ పట్టణంలోని బంజారా భవన్‌లో గురువారం నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులకు భవిష్యత్తునిచ్చి మార్గనిర్దేశం చేసిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. సేవాలాల్ స్ఫూర్తిని మరవకుండా ఆయన చూపిన మార్గంలో గిరిజనులు నడవాలని ఆకాంక్షించారు. రాబోయే కాలంలో హైదరాబాద్‌లో సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. హైదరాబాద్‌లో బంజారా భవన్ ఏర్పాటుకు సీఎం రూ.2 కోట్లు ప్రకటించారని పేర్కొన్నారు. దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధికి ఎస్ఎల్‌బీసీ, డిండి ఎత్తిపోతల పూర్తి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. కస్తూరిబా, ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం కమిటి సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, దేవరకొండ మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, జడ్పీటీసీ బాలు, ఎంపీపీలు జాన్‌యాదవ్, పార్వతీచందునాయక్, డీటీడబ్ల్యూఓ రాజ్‌కుమార్, బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌నాయక్, ఆల్ ఇండియా బంజార సంఘం అధ్యక్షుడు కేతావత్ లక్ష్మానాయక్, ప్రధాన కార్యదర్శి బిక్కునాయక్, పీఏసీఎస్ చైర్మన్ వేణుధర్‌రెడ్డి, బుజ్జి లచ్చిరాంనాయక్, బంజార సంఘం నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మిర్యాలగూడ రూరల్/ త్రిపురారం, ఫిబ్రవరి 22: మిర్యాలగూడ సబ్‌స్టేషన్ నుంచి వచ్చే 33 కేవీ త్రిపురారం ఫీడర్, 33 కేవీ పెద్దదేవులపల్లి ఫీడర్, 33 కేవీ మాటూరు ఫీడర్లులో మరమ్మతు కారణంగా శుక్రవారం ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనునట్లు కార్యాలయ కార్యని ర్వాహక ఇంజినీర్ ఐతగోని వెంకటేశ్వర్లు, త్రిపురారం ఏఈ రవీందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు : ఎస్ఐ

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 22 : ఇసుక అక్రమంగా రవాణా చేస్తే చర్యలు తప్పవని ఎస్ఐ రాంమ్మూర్తి హెచ్చరించారు. స్థానిక దేవరకొండ రోడ్డులో గురువారం ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టుకుని సీజ్ చేశారు.

యువతకు కౌన్సెలింగ్

కొండమల్లేపల్లి పట్టణంలో గురువారం సాయంత్రం ఎస్ఐ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇద్దరు యువకులు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా గమనించి విచిత్ర హెయిర్ స్టైల్‌ను చూసి వారిని ఆపి కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం పక్కనే ఉన్న సెలూన్‌కు తీసుకువెళ్లి దగ్గరుండి ట్రిమింగ్ చేయించారు.

తాజా మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్

మర్రిగూడ,ఫిబ్రవరి 22 : పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర సర్పంచుల సంఘం అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో గురువారం మండలంలోని పలువురు తాజా మాజీ సర్పంచులును పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ సర్పంచులు నల్ల యాదయ్య, చిట్యాల సబితాయాదగిరి రెడ్డి, కల్లు స్వాతీనవీన్ రెడ్డి పెండింగ్ బిల్లులను విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు.

29లోపు ఈకేవైసీ చేయించుకోవాలి :డీటీసీఎస్

డిండి, ఫిబ్రవరి 22 : ఆహారభద్రత కార్డులు కలిగిన వారందరూ ఈనెల 29లోపు ఈకేవైసీ చేయించుకోవాలని డీటీసీఎస్ శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. మండలంలోని వీరబోయినపల్లి, సింగరాజుపల్లి గ్రామాల్లో ఇప్పటి వరకు ఈ-పాస్ ఆన్‌లైన్ సేవలు అందుబాటులో లేకపోవడం వల్ల ఆ రెండు గ్రామాల్లో ఉన్న 3,696 మంది వినియోగదారులు ఈకేవైసీ చేయించుకోలేదన్నారు. వారి సౌకర్యార్థం ఉన్నతాధికారుల అనుమతితో గురువారం రేషన్ డీలర్లతో వీరబోయిన పల్లిలో 6 ఈ-పాస్ మిషన్లు, సింగరాజుపల్లిలో 4 ఈ-పాస్ మిషన్లు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

జీవీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత సినిమా ప్రదర్శన

• విద్యార్థులతో కలిసి సినిమాను చూసిన గుత్తా అమిత్‌రెడ్డి

విద్యార్థినులతో సినిమా చూస్తున్న గుత్తా అమిత్‌రెడ్డి

నల్లగొండ రూరల్/ నీలగిరి, ఫిబ్రవరి 22 : పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థినులకు ప్రోత్సహించడానికి గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ (జీవీఆర్) టూ వెల్త్ ఫెయిల్ సినిమాను గురువారం పలు థియేటర్లలోఉచితంగా ప్రదర్శించారు. మనోజ్ కుమార్ శర్మ అనే ఐపీఎస్ ఆఫీసర్ రియల్ స్టోరీతో రూపొందించిన చిత్రాన్ని పట్టణంలో నాలుగు థియేటర్లలో రెండు షోలను విద్యార్థులకు చూపించారు. ఎన్‌జీ, ఉమెన్స్ కళాశాలలకు చెందిన సుమారు 2,500 మంది విద్యార్థులు సినిమాను తిలకించారు. జీవీఆర్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి విద్యార్థులతో కలిసి సినిమాను చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సినిమాను పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులతో పాటు ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమయ్యే వారికి బాగా కనెక్ట్

ఆలయ నిర్మాణానికి రూ. 50 వేల విరాళం

నల్లగొండ సిటీ: కనగల్ మండలం చెట్లచెన్నారం గ్రామంలో నిర్మిస్తున్న కంఠ మహేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి బీఆర్ఎస్ నాయకుడు, గుత్తా మోమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి రూ.50 వేల విరాళాన్ని గురువారం అందజేశారు.

కార్యక్రమంలో లప్పుల నర్సింహగౌడ్, నాగులవంచ వెంకటేశ్వరరావు,అయితగోని స్వామిగౌడ్, హరికృష్ణ, కంచరకుంట్ల గోపాల్ రెడ్డి ఉన్నారు.

వేములపల్లి పీఏసీఎస్ చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాసం

రాములు యాదవ్‌కు నియామక పత్రం అందిస్తున్న సీఈఓ

వేములపల్లి, ఫిబ్రవరి 22: మండల కేంద్రంలోని పీఏసీఎస్ చైర్మన్‌పై గురువారం డైరెక్టర్లు పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. కేంద్ర పరిధిలో మొత్తం 13 మంది డైరెక్టర్లకు ఒకరు మృతిచెందగా మిగిలిన 12 మంది డైరెక్టర్లు డీసీఓ కిరణ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అవిశ్వాస తీర్మానంలో పాల్గొన్నారు. అవిశ్వాస తీర్మానాన్ని ఉదయం 11గంటలకు ప్రవేశ పెట్టగా 11 మంది సభ్యులు అనుకూలంగా ఓటు వేయడంతో తీర్మానం నెగ్గింది. మధ్యాహ్నం కొత్త చైర్మన్ ఎన్నిక నిర్వహించగా వేములపల్లి డైరెక్టర్ జడ రాములుయాదవ్‌ను మాజీ చైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్ ప్రతిపాదించగా మరో సభ్యురాలు పద్మ ఆమోదించారు. కార్యక్రమంలో డీసీఓ సూపరింటెండెంట్ విజయ్ కుమార్, సీనియర్ ఇన్‌స్పెక్టర్ స్వామి, సీఈఓ రవీందర్‌రావు, డైరెక్టర్ మాలి శంకర్‌రెడ్డి, శ్రీలత, సాంబయ్య, లక్ ప్రకాశ్, పాపయ్య, మధుసూదన్‌రెడ్డి, లచ్చిరెడ్డి, బాలోజి పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల్లో అవినీతికి పాల్పడితే చర్యలు : డీఆర్‌డీఓ

ప్రజావేదికలో మాట్లాడుతున్న పీడీ నాగిరెడ్డి

నల్లగొండ సిటీ, ఫిబ్రవరి 22: ఉపాధి హామీ పథకంలో కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది అవినీతి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఆర్‌డీఏ పీడీ నాగిరెడ్డి హెచ్చరించారు. మండలకేంద్రంలో గురువారం నిర్వహించిన 14వ విడుత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎస్ఆర్పీ, డీఆర్పీలు గ్రామాల్లో జరిగిన ఈజీఎస్ తనిఖీలపై అధికారులు, నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది గ్రామ పంచాయతీల వారీగా ప్రత్యేకంగా సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పని చేయని కూలీలకు పని చేసినట్లు మస్టర్లలో రాస్తేచ ఈజీఎస్‌లో పంచాయతీ పనులు చేయకుండా చేసినట్లు ఉంటే వారిని విధుల నుంచి తొలగిస్తామన్నారు. గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించడంతో పాటు తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. రాబోయే వేసవి కాలంలో కూలీల సంఖ్యను పెంచి ఉపాధి హామీ కింద వ్యవసాయ పనులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ చిట్ల వెంకటేశం, ఎంపీపీ కరీం పాషా, ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి, ఏపీఓ సుధాకర్ పాల్గొన్నారు.

'శ్వేతపత్రాలను కాంగ్రెస్ కరపత్రాల్లా వాడుకుంటున్నది'

చిట్యాల : రోడ్ షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

నకిరేకల్/నార్కట్‌పల్లి/చిట్యాల,ఫిబ్రవరి 22 : గత ప్రభుత్వంపై విడుదల చేసిన శ్వేతపత్రాలను కాంగ్రెస్ ప్రభుత్వం కరపత్రాల్లా వాడుకుంటున్నదని కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి విమర్శించారు. బీజేపీ నిర్వహిస్తున్న విజయ సంకల్ప యాత్రలో భాగంగా గురువారం నకిరేకల్, నార్కట్‌పల్లి, చిట్యాలలో ర్యాలీ, రోడ్ షో నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ రాష్ట్ర ఖజానాలో చిల్లిగవ్వ లేదంటున్న ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ఎలా అమలు చేస్తుందని ప్రశ్నించారు. రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పనిలో కేంద్రం వాటా ఉందని, ప్రతి ఇంటికి వచ్చే సంక్షేమ పథకంలోనూ కేంద్రం పాత్ర ఉందని ఆయన వివరించారు. కార్యక్రమాల్లో మాజీ ఎంపీ బూరనర్సయ్యగౌడ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు మనోహర్‌రెడ్డి, కాచం వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు నకిరేకంటి మొగులయ్య, గోలి ప్రభాకర్, గుడుగుంట్ల సాయన్న, మండలి వెంకన్న, పల్స శ్రీను పాల్గొన్నారు.

మైనంపల్లిలో రామన్న కానుక అందజేత

దేవరకొండరూరల్, ఫిబ్రవరి 22 : మండలంలోని మైనంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో మూడేండ్లుగా ఎంపీసీ గౌతమీరాంసింగ్ తన పేరు మీర పంచాయతీ పరిధిలోని ప్రతి ఆడబిడ్డ వివాహానికి రామన్న కానుకగా రూ.2,016 అందిస్తున్నారు. గురువారం మూడావత్ బిచ్చు,జయ కుమార్తె అమృత వివాహం సందర్భంగా ఆమె రామన్న కానుకను అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట్, చందు, రాంజీ, దాసు, తదితరులు ఉన్నారు.

రైల్వే ఉద్యోగి ఇంట్లో చోరీ

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 22 : మిర్యాలగూడ రైల్వే క్వార్టర్‌లో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. రూరల్ ఎస్ఐ సతీశ్ వర్మ తెలిపిన వివరాల ప్రకారం క్వార్టర్ నంబర్ 50/1 లో ఇంట్లో దీపక్ నివాసం ఉంటున్నాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో తలుపులు పగుల గొట్టి బీరువా లో దాచిన 16 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు కొత్తనగదు ఎత్తుకెళ్లారు బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పంచాయతీ ట్రాక్టర్ బోల్తా

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 22 : సామ్యాతండా గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ఇంజిన్, దుబ్బతండా గ్రామ పంచాయతీ ట్యాంకర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం రాత్రి ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించారు. కోదాడ-జడ్చర్ల రహదారిపై ప్రమాదవశాత్తు బోల్తా పడింది. ప్రమాదంలో ఎవరికి గాయపడలేదు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శులను వివరణ కోరగా ట్రాక్టర్‌ను ఎవరు అనుమతి తీసుకోలేదని, తరలింపు విషయం తెలియదని చెప్పారు.

సేవాలాల్ మహారాజ్ జయంతిని జయప్రదం చేయండి

సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

• ఎమ్మెల్సీ కోటిరెడ్డి

తిరుమలగిరి(సాగర్), ఫిబ్రవరి 22: ఈనెల 25న నాగార్జునసాగర్‌లోని హిల్‌కాలనీ లో గల సేవాలాల్ మహారాజ్ ప్రాంగణంలో జరిగే బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ జయంతిని, భోగ్ బండార్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. నల్లగొండలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో గురువారం జయంతి ఉత్సవాల కరపత్రాలను ఆయన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆంగోతు భగవాన్‌నాయక్‌తో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ప్రతి ఒక్క గిరిజనుడు సేవాలాల్ జయంతి కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ధనావత్ భాస్కర్‌నాయక్, రమావత్ రవినాయక్, మునినాయక్, దేవునాయక్ పాల్గొన్నారు.

ప్రచార రథం ప్రారంభం

ఈనెల 25న నాగార్జునసాగర్‌లో నిర్వహించే సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని జయప్రదం చేయాలని రంగుండ్ల గ్రామంలో సేవాలాల్ జయంతి ప్రచార రథాన్ని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర నాయకుడు ఆంగోతు భగవాన్‌నాయక్ గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్ర శంకర్‌నాయక్, రమావత్ సర్దార్‌నాయక్, రమావత్ నరేశ్‌నాయక్, మాజీ ఎంపీటీసీ జటావత్ తులసీనాయక్, రంగుండ్ల మాజీ సర్పంచ్ కోటినాయక్ పాల్గొన్నారు.

మహిషాసురమర్ధిని ఆలయ వార్షికోత్సవం

ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

అడవిదేవులపల్లి, ఫిబ్రవరి 22 : మండల కేంద్రంలోని మహిషాసురమర్ధిని అమ్మవారి ఆలయ ప్రథమ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. వార్షికోత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. కాగా ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ అర్చకులు వెల్లటూరి జగన్మోహన్ శర్మ, వెల్లటూరి రామ్మోహన్‌శర్మ ఆధ్వర్యంలో గురువారం గణపతి పూజ, శాంతి కుంభాభిషేకం, రుద్ర హోమం, దుర్గాసూక్త, శ్రీసూక్త హోమం, నవగ్రహ హోమం, మహాపూర్ణాహుతి వంటి పూజలు నిర్వహించడంతోపాటు భక్తులకు మహా అన్నదాన వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో పొదిల శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, బాలు పాల్గొన్నారు.

ఘనంగా జోగ్ ఉత్సవాలు

యాపలపాయతండాలో పూజలు నిర్వహిస్తున్న బావోజీ

చందంపేట, ఫిబ్రవరి 22 : ప్రతి ఏడాది మాఘ మాసంలో గిరిజనులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే జోగ్ ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని యాపలపాయతండా, నేరుట్లతండా, చౌటుట్లతండా, నేరేడుగొమ్ము మండలం బచ్చాపురం, నల్లబండతండా, చిన్నమునిగల్ దాసర్లపల్లి గ్రామాల్లో గిరిజనుల ఆధ్వర్యంలో సర్దార్ పూల్‌సింగ్ బావోజి సమక్షంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి కానులు స్వీకరించడంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బావోజీలు జీవన్ భగత్, రఘు భగత్, బాబులాల్, డాక్యనాయక్, దాస్యానాయక్, హరిలాల్, మకట్‌లాల్, చిన్నానాయక్, బిచ్చానాయక్, బుజ్జిబాబు, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల పరిశీలన

విద్యార్థుల మార్కులను పరిశీలిస్తున్న బృందం

త్రిపురారం, ఫిబ్రవరి 22: మండలంలోని చెన్నాయిపాలెం ఉన్నత పాఠశాలలో గురువారం పదో తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కులను పెద్దదేవులపల్లి హెచ్ఎం రమావత్ రవినాయక్ బృందం సభ్యులు పరిశీలించారు. ఫార్మటివ్ పరీక్షల్లో విద్యార్థులు పొందిన మార్కులు, ప్రాజెక్టు పని, రాత పని, చదవడం, స్వతహాగా విద్యార్థులు రాసిన, సేకరించిన, రూపొందించిన వాటి వివరాలు పరిశీలించారు. మార్కులు విద్యార్థులు సరిగా వేశారా అ